సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయండి : నెల్లి సూర్యనారాయణ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ లో గల స్థానిక ఎలైట్ కాలేజీ ఆవరణలో బుధవారం పాలకొండ సి.పి.ఐ పార్టీమండల మహాసభ సమావేశం బెహర బంగారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఐ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరము కష్ట జీవుల తరఫున భూమి కోసం,భుక్తి కోసం దేశ విముక్తి కోసం బ్రిటిష్ కాలం నుంచి పనిచేసిన అనుభవం, నిరంతరము అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన పని చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సూర్యనారాయణ ఈ సందర్భంగాగుర్తు చేశారు.ఆనాడు పాలకొండ ప్రాంతంలో గిరిజన పేదలకు భూ పంపిణీ చేయాలని జంపర్ కోట, అమ్మ చెరువు గూడలు, బొమ్మిక తదితర ప్రాంతాలలో ఆనాటి ఫారెస్ట్ అధికారులను ఎదిరించి ఎన్నోభూ పోరాటాలు జరిపి పేదలకు సుమారు 1400 ఎకరాలు భూమిని అప్పచెప్పమని, అంతేకాకుండా సమాజంలో అతి హీనంగా చూడబడిన పేదలకు పాలకొండ పట్నంలో గల బుట్టి మఠం వద్దఇళ్ల స్థలాలు ఇప్పించి వాళ్ళ నివాస,ఆవాస ప్రాంతాలుగా గుర్తింప చేయించమని ఆ చరిత్ర ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి మాత్రమే ఉందని సూర్యనారాయణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి పోరాటాలు చేయడం ద్వారా పేద ప్రజలకు ఎర్రజెండాకు ఉన్న సంబంధాన్ని ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. అలాంటి ఉద్యమాలు ద్వారానే అశేష ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీలు నిరంతరము పనిచేస్తున్నాయి కనుకనే ఆనాడు పోరాడి సాధించుకున్న హక్కులను, హరించే విధంగా నేటిపాలకులు తిరగ దోడుతున్న నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రముఖ న్యాయవాది పార్టీ జిల్లా సభ్యులు ఉత్తరావల్లి మురళి మోహన రావు మాట్లాడుతూ నిరంతరము ప్రజల కోసం కష్టపడుతూ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా ద్వితీయ మహాసభలు ఆగస్టు 8, 9వ తేదీల్లో పాలకొండ పట్నంలో జరగబోతున్న నేపథ్యంలో ఇది ఎంతో వ్యయ,ప్రయాసలతో కూడుకున్న పని కనుక పెద్ద మనసుతో పట్నంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలు జయప్రదం చేయాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పల నాయుడు సమక్షంలో ఈ మండల మహాసభ నూతన సమితిని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా ద్వారపూడి అప్పలనాయుడు, సహాయ కార్యదర్శిగా బెహరా బంగారుతో కలిపి ఐదు మందితో మండల సమితిని ఎన్నుకోవడం జరిగింది. మండల మహాసభ తీర్మానాలు. పాలకొండ మండలంలో వ్యవసాయానికి ఎంతో కీలకమైన తోటపల్లి కాలువలు ఆధునీకరణ మరియు జంపర్ కోట పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని, అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని పాలకొండ పట్నంలో పేదలకు రెండు సెంట్లు మరియు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీల అమలు చేయాలని కోరుతూ ఉద్యమానికి సిద్ధం చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో బుడితి భారతి, ఎల్లుమహంతి సోమశేఖర్ శ్రీనివాసరావు, ఆదినారాయణ విశ్వేశ్వరరావు, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం క్లస్టర్ పరిధిలో 95 శాతం సుపరిపాలన పూర్తి

విశాలాంధ్ర - సీతానగరం : మండలం లో సుపరిపాలన కార్యక్రమం చురుగ్గా జరుగు తున్నట్లు టిడిపినాయకులు పెంట సత్యం నాయుడు రౌతువేణు గోపాలనాయుడులు తెలిపారు. ఇంటింటికి వెళ్లి గత ఏడాది కాలంలో తెలుగు దేశం ఉమ్మడి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమపథకాలు గూర్చి తెలియ జేయడంతో పాటు కరపత్రాలను టీడీఐ నాయకులు అందజేస్తున్నారు. సీతానగరం క్లస్టర్ పరిధిలో 11గ్రామ పంచాయతీల్లో 9 పంచాయతీల్లో 97శాతం కార్యక్రమం పూర్తికాగా, చెల్లము నాయుడువలస, లక్ష్మీపురంలో మిగిలి ఉందని క్లస్టర్ ఇంచార్జ్, పెదబోగిల మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలు, సూచనలతో తన క్లస్టర్ పరిధిలోని పెదభోగిల, లక్ష్మీపురం, చెల్లమునాయుడువలస, బూర్జ, కృష్ణరాయపురం, పెదంకలాం, సుమిత్రాపురం, వెంకటాపురం, నీలకంతాపురం, నిడగల్లు, పాపమ్మవలస, ఇప్పలవలస గ్రామాల్లో 97 శాతం పూర్తి జరిగినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఎప్పటి కప్పుడు పార్టీ ఆదేశాలు, ఎమ్మెల్యే ఆదేశాలను ఆయా గ్రామాల పరిధిలో ఉన్న నాయకులకు తెలియజేసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సుపరిపాలన కార్యక్రమానికి మంచి స్పందన వస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు అప్పయిపేట బూత్ ఇంచార్జిలు రాంబాబు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలో గల బిత్రపాడు పంచాయితీలో నాటు సారా అమ్మకాలపై దాడులు నిర్వహించినట్లు చినమేరంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. అనిష్ తెలిపారు.బుధవారం నిర్వహించిన ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారా తో పట్టుబడ్డ ఒక వ్యక్తిని అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించినట్లు ఆయన తెలియజేశారు. స్పెషల్ బ్రాంచ్ అందించిన స్పష్టమైన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు ఈ దాడులలో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

10 రోజుల్లో అన్నదాత సుఖీభవ....ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : రైతులందరికీ మరో పదిరోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని అలాగే ఆగస్టు పదిహేనవ తేదీ నుండి మహిళలకు ఉచితబస్సు పథకం వర్తిస్తుందని మంత్రి సంధ్యారాణి అన్నారు.బుధవారం ఉదయం మండలంలోని కొట్టుపరువు పంచాయతీ బూర్జి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామంలో ఘనస్వాగతం లభించింది. ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ వస్తున్న వైకాపా నాయకులను నిలదీయండన్నారు. వెంట వచ్చిన కార్యకర్తల ఇండ్లలో తెదేపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేవో అని అడిగి నిలదీయాలని పిలుపునిచ్చారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వర్తించేందుకు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం దోహద పడుతుందన్నారు. అలాగే గ్రామంలో పాఠశాలను పరిశీలించారు. దేశ భక్తి గీతానికి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆమె తోపాటు సీనియర్ నాయకులు బసవయ్య,కరిబుగత భాస్కరరావు, ఆముజూరి శ్రీనివాసరావు, ఎక్కుదు గణపతి, మత్స శ్యాం, అప్పికొండ యుగంధర్,బూస తవుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వానికి రెండు కళ్ళు ప్రభుత్వ విప్ జగదీశ్వరి కూటమి

విశాలాంధ్ర - కొమరాద : ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అని బుధవారం కోటిపాం పంచాయతీలో తారురోడ్ నుండి సత్యనారాయణ స్వామి ఆలయం వరకు సుమారు 40 లక్షలతో నిర్మించిన నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి రహదారి మంచినీటి సదుపాయం మరి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గత ప్రభుత్వంలో అమ్మ ఓడి అని చెప్పి ఒక విద్యార్థికే డబ్బులు ఇచ్చే వారిని ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేటు పాఠశాలకు వెళ్లే అర్హులైన విద్యార్థులకు ఎంత మంది ఉంటే అంతమంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తల్లులు ఖాతాలో జమ చేశాయని వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ మహిళలకు ఫ్రీ బస్సు ఆగస్టు 15 నుంచి ప్రారంభమవుతుందని రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామని ఆమె తెలిపారు అనంతరం స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ వెళ్లి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు ఇక్కడ చదువుతున్న పిల్లలకు మధ్యాహ్నం భోజనం పథకం వంటగది కావాలని ఉపాధ్యాయులు స్థానిక పెద్దలు ఆమెకి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ తూర్పు కాపు డైరెక్టర్ ఎస్ శేఖర్ పాత్రుడు కోటిపాం సర్పంచ్ ఎంపీడీవో ఏ రమేష్ సుంకర సుగుణ గులిపిలి సుదర్శన్ రావు విక్రాంపురం ఎంపీటీసీ సభ్యులు దేవకోటి వెంకట నాయుడు పొట్నూరు వెంకట నాయుడు కురుపాం ఏఎంసి వైస్ చైర్ పర్సన్ గార గౌర్ శంకర్రావు జనసేన పార్టీ మండల కన్వీనర్ శ్రీకర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్వారపురెడ్డి సురేష్ అరుకు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బిద్దకు తమ్మయ్య కురుపాం ఏఎంసి డైరెక్టర్ నీరస శ్రీనివాసరావు గంట వెంకట్ నాయుడు బురిడీ వేణుగోపాల్ నాయుడు బురిడీ ఖాళీ కేతిరెడ్డి అచ్యుతరావు రాఘవ బత్తిలి శీను బొంగు బానోజి పంచాయతీరాజ్ ఏఈ పనిష్ హౌసింగ్ ఏఈ డి రాములు తదితరులు పాల్గొన్నారు.

రుద్రాభిషేకంలో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు, మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరపు అచ్చం నాయుడు స్వగ్రామమైన నిమ్మాడలో వెలిసినటువంటి శ్రీ కాశి విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం బుధవారం నిర్వ హించారు. పట్టణానికి చెందిన ప్రముఖ నాడీ జ్యోతిష్యులు, శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వ పత్రి పూజ నిర్వహించారు. ఈ రుద్రాభిషేకంలో మంత్రి కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

ఆగస్టు 9 ఆదివాసి దినోత్సవం లోగా గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి

విశాలాంధ్ర - పెదబయలు : డీఎస్సీ లో 100% ఉద్యోగాలు గిరిజనులకు కేటాయించాలని లేదా ఈ మెగా డీఎస్సీ నుండి ఆదివాసి ప్రాంత పోస్టులు మినహాయించి ప్రత్యామ్నాయ జీవో ఇచ్చిన తర్వాత ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా మా ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు భర్తీ చేయాలని గిరిజన సంఘం మాజీ అధ్యక్షులు బోండా సన్నీ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానిక ఆదివాసి ఉద్యోగుల భవనంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కోకన్వీనర్ మాధవరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసి గిరిజన సంఘం పూర్వ అధ్యక్షులు బొండా సన్నీ బాబు హాజరై సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా అనేక ఉద్యమాలు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి మే 13 వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున ఈ డీఎస్సీ లో 100% ఉద్యోగాలు గిరిజనులకు కేటాయించాలని లేదా ఈ మెగా డీఎస్సీ నుండి ఆదివాసి ప్రాంత పోస్టులు మినహాయించి ప్రత్యామ్నాయ జీవో ఇచ్చిన తర్వాత ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా మా ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర కూటమి ప్రభుత్వం గిరిజన నిరుద్యోగుల పట్ల స్పందించకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయకపోవడంతో ఆగస్టు 1వ తేదీ నుండి చింతపల్లిలో జీబ్ జాత ప్రారంభమై 8వ తేదీ పాడేరు ఐటిడిఏ మహా ధర్నాలో ముగిస్తుందని మహా ధర్నా తర్వాత ఆగస్టు 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆదివాసి ప్రాంతాల్లో 100% ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు ప్రకటించకపోతే భవిష్యత్తులో ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పదాల్ పరిశీలకులుగా పాల్గొన్నారు అనంతరం ఆదివాసీ నిరుద్యోగుల సంఘం నూతన మండల కమిటీ 13 మందితో ఎన్నుకోవడం జరిగింది మండల కన్వీనర్ జె చలపతి. కోకన్వీనర్లు బి మచ్చ కొండపరాల్ వినయ్ కుమార్ దిలీప్ కృష్ణవేణి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సత్య రావు కుమార్ స్వామి బాలరాజు కొండబాబు కమలాకర్ రావు శివకుమార్ కృష్ణ రాజేశ్వరి ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సాధన కమిటీ నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమ వుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు టి. సుబ్బా రావు అన్నారు. బుధవారం పోతంగి పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. భీమరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రం లోసు పరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఓ దృష్టికి ఎటపాక సమస్యలు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం ఎటపాక మీకోసం ప్రజా దర్బార్‌లో ఎటపాక యువజన నాయకులు గొల్లపల్లి శివబాబు, గజ్జెల శ్రీనివాస్, దాసరి నరేష్, బత్తుల మహేష్, పెసా కార్యదర్శిలు, పూనెం నరేష్ తుర్రం అర్జున్ మన సమస్యల పట్ల పిఓ నీ కలిశారు. మండలాల్లో అక్రమంగా ఇసుక మట్టి రవాణా జరుగుతున్నదని దీనిపై తాహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని అదేవిధంగా ప్రధాన జాతీయ రహదారి మరమ్మతులు చేయాలని, ఎటపాక ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి సిఎస్ఐ యుపిఎస్ పాఠశాలను ప్రభుత్వం లో విలీనం చేసుకొని కొత్త పాఠశాలను మంజూరు చేయాలని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని ,మండలంలో పారిశుధ్య కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయని గ్రామాలలో బ్లీచింగ్ పాగింగ్ వంటి పారిశుధ్య కార్యక్రమాలు జరగట్లేదని దీనివల్ల అంటూ వ్యాధులు ప్రబలి జనాలు ఆసుపత్రి పాలవుతున్నారని పి.ఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలపై స్పందించిన పి ఓ వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అమీనాబాద్‌లో పోలీస్ పల్లె నిద్ర

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి ఎస్సై చినబాబు తన సిబ్బందితో కలిసి లోతట్టు ప్రాంతమైన అమీనాబాద్ గ్రామంలో పల్లె నిద్ర చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై పలు అంశాల పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగాల పేరుతో జరుగు తున్న మోసాలు, అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పొలాలలో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వల్ల జరిగే ప్రమా దాలు మరియు చట్ట పరమైన పరిణామాలను గ్రామస్తులకు వివరించి, ఇలాంటి చర్యలను తక్షణమే మాను కోవా లని సూచినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఉపయోగం, ఎలా రిజిస్టర్ కావాలో మరియు అత్య వసర సమయంలో ఎలా ఉప యోగించాలో కూడ వివరించామని చివరగా, ఎన్డీ పీఎస్ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల తయారీ, నిల్వ, వినియోగం వంటి కార్యకలాపాలలో పాలొంటే తీవ్రమైన శిక్షలు ఉంటాయని తెలిపారు.

శతశాతం రిజర్వేషన్ అమలు పరచాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల : మండల కేంద్రంలో రెయిన్బో కార్నర్ వద్ద డీఎస్సీ అభ్యర్థులు సమావేశం అయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత ఉపాధ్యాయ ఉద్యోగాలు జీవో నెంబర్ 3 లేకపోవడం వలన ఎస్టీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న ఉద్యోగాలు స్థానికులకు చెందకుండా పోతున్నాయని అభ్యర్థులు తెలుపుతున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుండి గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ సాధన కమిటీ మరియు వివిధ ఉద్యోగ నిరుద్యోగ సంఘాలు దీనిని ఖండిస్తూ వివిధ రకాలుగా ప్రభుత్వానికి తెలియపరిచారు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో డిఎస్సీ అభ్యర్థులు మరియు గిరిజన ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ సేకరణ వర్క్ షాప్ నిర్వహించి గిరిజన ప్రాంత నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% రిజర్వేషన్ అమలు జరగటం కోసం ఆగస్టు 1 నుండి 8 తేదీ వరకు జరుగు జీపు యాత్ర ద్వారా గిరిజన గ్రామలలో ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ మరియు గిరిజన నిరుద్యోగ సంఘాలతో గ్రామాల్లో వెళ్ళనున్నారు. గిరిజన ప్రాంతంలో 100% రిజర్వేషన్ కై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని , డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ సాగిన సింహాచలం కో కన్వీనర్ వంతల రాజం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో , జీవో నెంబర్ 3 సాధన కమిటీ సహాయ కార్యదర్శి మత్స్యరాస నారాయణరాజు, పీసా కమిటీ మండల అధ్యక్షులు లకే రామ కృష్ణ, మాసాడి గణేష్ సాగిని రాజు కొటారి చంటిబాబు కొటారి సత్యనారాయణ కిట్లంకి వరప్రసాద్ పాంగి హేమంత్ కుమార్, కామేష్ పాల్గొన్నారు.

కొత్త మండలం ఏర్పాటుకై భారీ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - పెదబయలు : మండలంలోని మారుమూల కుంతర్ల పంచాయతీలో వివిధ పంచాయతీల ప్రజలు నిరసన ర్యాలీలు నిర్వహించారు. బుధవారం గుత్తుల పుట్టు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో 14 పంచాయతీల అన్ని గ్రామాల ప్రజలు కలుపుకొని గుత్తుల పుట్టును ప్రత్యేక కొత్తమండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని భారీ నిరసన ర్యాలీ చేశారు,. పూర్వం సరైన రోడ్డు మార్గం లేక రాకపోకలకు ఇబ్బంది అవుతుందని సుమారుగా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదబయలు మండల కేంద్రం ఏర్పాటు చేస్తూ మా పంచాయతీలను కలపడం జరిగింది, అప్పటినుంచి ఇప్పటివరకు మండల కేంద్రానికి చేరుకోవాలంటే సుమారు 60 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ లేదా ఇతరత్రా వాహనాల మీద వెళ్లడం జరుగుతుంది వారు ఆవేదన వ్యక్తం చేశారు , కొన్నిసార్లు మండల అధికారులను కలవాడని వెళ్ళినప్పుడు, ఆఫీసు పనులు మీద వెళ్ళినప్పుడు పనులు జరగకపోతే నిరాశతో 60 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం చేస్తూ రాత్రి 9 10 గంటలకి ఇంటికి చేరుకునేటువంటి పరిస్థితి వారు పేర్కొన్నారు ప్రస్తుత పెదబయలు మండలంలో పంచాయతీలు, గ్రామాలు జనాభా దృష్ట్యా ఎక్కువ ఉండడం వలన మా మారుమూల గ్రామాల్లో మండల అధికారులు అంతంతమాత్ర అన్న గ్రామ సందర్శనలు.ప్రజా ప్రతినిధులు పర్యటించి ప్రత్యేక దృష్టి సారించక, అభివృద్ధి కీ మార్కుల పంచాయతీలు ఆమడ దూరంలోనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుత్తులపుట్టు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో కుంతుర్ల పంచాయతీలో అన్ని గ్రామాల ప్రజల తో భారీ నిరసన ర్యాలీ ద్వారా మాకు గుత్తులపుట్టు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు, వంతల సూరిబాబు, బోనంగి పడాల్ , మణుగూరు బాబుజి, కించే సింహాచలం, గోవింద్ పడాల్, పనస బంగారునాయుడు, లక్ష్మణ్ పడాల్, వంతల రమణ, కోమటి, నాగరాజు, సింహాచలం భాస్కర్ రావు, నాయుడు,మోహన్, కొండబాబు, చిన్నయ్య దొర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సోమవరం గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించండి వైకాపా సీనియర్ నాయకుడు చిన్నబ్బాయి

విశాలాంధ్ర - చింతపల్లి : అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామంలో మరమ్మతులకు గురైన నీటి పథకాలకు మరమ్మత్తులు నిర్వహించి వినియోగం లోకి తీసుకువచ్చి గ్రామస్తుల నీటి సమస్యలు పరిష్కరించాలని ఆ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, వైకాపా సీనియర్ నాయకుడు సుంద్రు చిన్నబ్బాయి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సోమవరం గ్రామంలో సుమారు 80 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఒకే ఒక్క బోరు నీటి పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయలతో రెండు నీటి (వాటర్) ట్యాంకులు నిర్మించడం జరిగిందని, గ్రామంలో మూడు చేతి పంపులు ఉన్నా, రెండు చేతి పంపులు, రెండు నీటి (వాటర్) ట్యాంకులు మరమ్మత్తుకు గురయ్యాయి అన్నారు. ఈ సమస్యను గడచిన ఆరు నెలల క్రితమే చింతపల్లి గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అధికారులు వచ్చి సమస్యను పరిశీలించి మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పడం తప్ప, నేటి వరకు ఆ సమస్య పరిష్కరించకపోవడంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యపై పంచాయతీ పాలకవర్గం కూడా పట్టించుకోకపోవడం వలన గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు మరమ్మత్తులకు గురైన బోర్లు, నీటి (వాటర్) ట్యాంక్ లను మరమ్మత్తులు నిర్వహించి సోమవారం గ్రామ త్రాగునీటి సమస్యను పరిష్కరించి గ్రామస్తుల దాహార్తిని, నీటి అవసరాలను తీర్చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ట్రైప్-4 బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గాదెలవలస గ్రామములో ట్రైప్ బి4 బాలికల వసతి గృహాన్ని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారంనాడు ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు మేళతాళాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతం పలికారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించబడిన బాలికల వసతిగృహం ఎట్టకేలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర మీద చేతుల మీదుగా ప్రారంభించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు, తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాలికలు చదువు కోవడానికి వసతి గృహాలు ఎంతో ఉపయోగ పడు తున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఈవసతిగృహం ప్రారంభం వలన ఈప్రాంతంలో బాలికల్లో విద్య మరింత అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. బాలికలు బాగా చదువుకొని అన్నిరంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి తేజేశ్వరరావు, ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, తహసిల్దార్ ప్రసన్నకుమార్, జిసిడిఓ భారతి, ఎంఈఓ సూరిదేముడు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మూడడ్ల శంకరరావు, సర్పంచ్ బి తిరుపతిరావు, టీడీపీ నాయకులు పెంట సత్యం నాయుడు, రౌతువేణుగోపాలనాయుడు, దామినేని భాను ప్రసాద్,బోగి శంకరరావు, బొన్నాడ సత్య నారాయణ, యాండ్రాపు ప్రసాదరావు, తిరుపతి రావు, రవీంద్ర, ధనంజయ, రామినాయుడు, బుడితి శ్రీనివాసరావు,గరికయ్య, కె అరవింద్ కుమార్, రెడ్డి సింహాచలం, పైల నాగభూషణం, తేలు చంద్రశేఖర్, బలగ శ్రీనివాసరావు, కళ్యాణ బలరాం,జగన్నాథం, జనసేన నాయకులు శంకర్రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, చుట్టు పక్కల ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారము నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉద్దేశించి నేచర్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి టి సంతోష్ కుమార్ మాట్లాడారు. మానవ అక్రమ రవాణా వ్యవస్థీకృత నేరం ఈ దోపిడిని అంతం చేద్దాం అనే నినాదంతో జిల్లాలో మానవ అక్రమ రవాణా మరియు వెట్టి చాకిరి నిర్మూలనకై అందరూ కృషి చేయాలని జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ సంస్థలు మరియు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. 2024 నివేదిక ప్రకారం అక్రమ రవాణా బాధితుల్లో 61% మంది మహిళలు మరియు బాలికలు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు.వీరిలో 90% మంది లైంగిక దోపిడీకి పాల్పడుతున్నారు. కూలీలకు అప్పు, బెదిరింపు, హింస, పనికి తగ్గ సరైన వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది జరిగినప్పుడు ప్రభుత్వాలు సంస్థలు, మరియు వ్యక్తులతో సహా అన్ని రంగాల మద్దతు కూడగట్టుకుని బాధితులకు అండగా ఉండాలని ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని జిల్లా స్థాయిలో మానవ అక్రమ రవాణా మరియు వెట్టిచాకిరి నిర్మూలనకై డిఎల్ఎస్ఎ, ఆర్డిఓ, లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మొదలైన ప్రభుత్వ సంస్థలతో నేచర్ ఎన్జీవో , ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్‌తో కలిసిమానవ అక్రమాణ నివారణ పై ఉక్కుపాదం పాదం మోపాలని తెలియపరచారు కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి, సిబ్బంది నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. టి సంతోష్ కుమార్. బి.కృష్ణబాబు. సునీల్ అద్దు కొండప్పా. మొస్య. నగేష్. పద్మ. శైలజ. హిమబిందు. విద్యార్థినులు పాల్గొన్నారు.

చినఅంకలం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీవోలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని చినఅంకలాం గ్రామంను బుధవారం నాడు ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మలు సందర్శించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పి4 సర్వేను వెరిఫికేషన్ చేసారు. గ్రామపంచాయతీలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పోల తిరుపతి రావు, మాజీ సర్పంచ్ నరహరి, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దుపై సీపీఎం హర్షం...

రాష్ట్ర వ్యాప్త ఒప్పందాలను రద్దుచేయాలి
సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బరావమ్మ డిమాండ్

విశాలాంధ్ర - బెలగాం : మన్యం ప్రాంతాలలో గిరిజనులకు నష్టం చేకూర్చే ఒప్పందాలకు కార్పొరేట్లతో కుమ్మక్కై హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకున్న గిరిజనులు, సిపిఎం పార్టీ పోరాట ఫలితమే అదానీ పవర్ ప్రాజెక్ట్ రద్దన్ని దీనిని రాష్ట్ర కమిటీ హర్షిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. సుబ్బరావమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వై నాయుడు, కె. రామస్వామిలతో కలసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకై ఆదాని సంస్థకు అప్పగించి, గత రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ద్రోహం చేసిందని, ఆనాటి నుండి సిపిఎం పలుదపాలుగా ఎన్నో పోరాట కార్యక్రమాలు చేపట్టిందని, నిర్బంధాలను దాడులను ఎదుర్కొందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పవర్ ప్రాజెక్టు విధానాలను నేటి కూటమి ప్రభుత్వం వ్యతిరేకించిందని, నేడు అదే విధానాలను టిడిపి కూటమి ప్రభుత్వం వంత పాడుతూ ఆదానికి శక్తిగా మారడాన్ని గిరిజనులు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. గిరిజన హక్కులను కాలరాస్తున్న 1/70 చట్టాన్ని సవరించదాన్ని అటవీ హక్కుల సంరక్షణ చట్టాన్ని మార్చదాన్ని అలాగే జీవో నెంబర్ 3 రద్దు ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంత బంద్ కూడా చేపట్టిందని తెలిపారు. వాటి ఫలితంగానే పాచిపెంట మండలం కరాయివలస, కురుకుట్టిలో అదానీ పవర్ ప్రాజెక్టు నిర్మాణం రద్దుకు ప్రత్యేక జీవో విడుదలని అన్నారు. పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ మద్దతు పూర్తిస్థాయిలో ఉన్నందున ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులు గిరిజనుల సంపదను కొల్లగొట్టే ప్రయత్నం చేపడుతుందని, దీనిని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వివరించారు. స్మార్ట్ మీటర్ల ఒప్పందంతో ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారాలు ఎదుర్కొంటున్నారని వాటిని కూడా రద్దు చేయాలని, అలాగే అనంతగిరి, అరకు, కరేడు ప్రాంతాలలో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు సేకరిస్తున్న భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, ప్రాజెక్టుల ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిష్టానం మేరకు ప్రభుత్వాలు పనులు చేపట్టాలని లేకుంటే భవిష్యత్తులో మరెన్నో బలమైన పోరాటాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కార్పొరేట్, ఉన్మాదపు రాజకీయాలను ఎదురొడ్డి నిలబడితేనే సమస్యకు పరిష్కారం కురుకుట్టి పోరాటం రుజువు చేసిందన్నారు. ఆ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నిందని, దానిని నిర్భయంగా సిపిఎం కార్యకర్తలు, గిరిజనులు ఎదుర్కొన్నారని, ఇకనైనా ప్రజా వ్యతిరేక విధానాల అమలులో ప్రజా పోరాటాలను గమనంలో ఉంచుకోవాలని వాపోయారు. అదానీ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనంతగిరి జిల్లా పరిషత్ సమావేశంలో సిపిఎం జెడ్పిటిసి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించి ప్రతినిధుల అందరితో ఏకగ్రీవంగా తీర్మానం చేపట్టారని, అటువంటి కృషి పట్టుదల రాష్ట్రంలో వైసిపి, టిడిపి కూటమి ప్రతినిధులకు లేకపోవడం అన్యాయమని, ముఖ్యంగా మన్యం జిల్లాలో గిరిజన శాఖ మంత్రి, ఎమ్మెల్యేల పాత్ర ఏమీ లేదన్నారు. అలాగే జిల్లాలో గిరిజన సంపదకు నిలయమైన కొండలను మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారని, చాలాకాలంగా పంట పండిస్తున్న భూములకు మాత్రం పట్టాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని ఎంఆర్ నగరం గ్రామ శివారులో గల చిన్న రాయుడు చెరువులో పడి వ్యక్తి మృతి చెందాడు. బుధవారం మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అందిన వివరాల మేరకు గ్రామంలోని బజారు వీధికి చెందిన సింగిరెడ్డి రమేష్ (35) అనే వ్యక్తి పోలం పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు . మద్యానికి బానిస కావడంతో గత కొద్దిరోజులుగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో రమేషు చెరువులో పడి మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతునికి భార్యతో పాటు కుమార్తె ఉంది. జరిగిన సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - పాచిపెంట : మావోయిస్టు వారోత్సవాలు దృశ్య మండ లంలో గల ప్రధాన కోడళ్ళు వద్ద పాచిపెంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట సురేష్ ఆధ్వ ర్యంలో మమ్మర తనిఖీలు చేపడుతున్నారు. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు జరుగుతు న్నందున భద్రత దృష్ట్యా ఉన్నతాధికారుల సూచనల మేరకు పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, వాహనాలు తనిఖీలు, చేయడం జరుగుతుందని పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. మావోయిస్టు వారోత్సవాలు దృష్ట్యా ప్రజా ప్రతినిధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసినట్లు తెలిపారు.

అనంతరావు మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర - బెలగాం : రైల్వే టిటిఐగా విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్న పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన నారద అనంత రావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో విశాఖపట్నంలో రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామం బాలగుడబకు తరలించారు. అనంతరావు మృతి విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జోన్ ఉపాధ్యక్షులు గంధారపు శ్రీనివాసరావు మృతదేహం వద్ద నివాళులు అర్పించి మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఆయనతో పాటు ఆర్.ఎస్ రాయ్, జి.ఎ. నరసయ్య, జి.శ్రీను, ఎం.శ్రీను, కె.నూకరాజు, అప్పలరాజు, గోవిందరాజులు తదితరులు సంతాపం తెలిపారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - సీతంపేట : మండలం దోనుబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా ఈనెల 28 నుండి ఆగస్టు 3వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని దోనుబాయ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మస్తాన్ తెలిపారు. మన్యం ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పగడ్బందీగా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఢిల్లీకి బత్తిన...

విశాలాంధ్ర - పాలకొండ : నేషనల్ కాంక్లేవ్ సమావేశానికి పార్వతీపురం నియోజకవం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యువ న్యాయవాది,పాలకొండ ప్రాంతానికి చెందిన బత్తిన మోహన్ ను ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వై స్ షర్మిల రెడ్డి,ఆగస్టు 2వ తేదీన జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ లో నిర్వహించబోతున్న నేషనల్ కాన్క్లేవ్ సమావేశమునకు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తున్నటువంటి న్యాయవాదులకు,మరియు ఉమ్మడి జిల్లాల నుండి ఎంపిక చేసిన ఇన్ ఛార్జ్ ముఖ్య నాయ కులకు ఇప్పటికే ఆహ్వానం అందింది. ఈ సమావేశమునకు కాంగ్రెస్ పార్టీ ప్రతివక్ష నాయకులు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలుసోనియా గాంధీ, ప్రియాంక గాంధీ మరియు ముఖ్య నాయకులు పాల్గొనున్నారు. ఈ సమా వేశానికి ఎంపిక చేయడం పట్ల వైయస్ షర్మిలకి బత్తిన మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. మోహన్ రావును గుర్తించి ఎంపిక చేయడం పట్ల పార్వతీపురం నియోజకవర్గంతో పాటు పాలకొండ నియోజక కాంగ్రెష్ పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అబిమానులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేసారు.

సీపీఐ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పాలకొండలో ఆగస్టు 8, 9 తేదీలలో జరుగు భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) జిల్లా 2వ జిల్లా మహాసభలలో జిల్లా ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కుండంగి లింగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ సభ్యులు, సానుభూతి పరుల తో జరిగిన సమావేశం పిలుపునివ్వడం జరిగింది ఆ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం పురవీధిలో, సంతలో జిల్లా మహాసభలు గూర్చి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని కార్పొరేట్ల, మతోన్మాదం నుండి కాపాడుకోవడానికి రైతు మెడకు ఉరితాడులా కేంద్ర నూతన చట్టాలు కార్మిక హక్కులు హరించేలా నాలుగు లేబర్ కోడ్ లు అమలు లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగం ప్రమాదంలో పడేలా కేంద్ర పరిపాలన, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానం వ్యతిరేకించండం కోసం కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాల వ్యతిరేకించండ కోసం రైతులు పండించే అన్ని పంటలు కు మద్దతు ధరలు చట్టం చేయాలని,ఉపాధి పనులు 200రోజులు కల్పించాలి, 600రూపాయలు కూలి ఇవ్వాలని కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీ వెనక్కి తీసుకోవాలని. కో-ఆపరేటివ్ వ్యవస్థలను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కో-ఆపరేటివ్ పాలసీని వెనక్కి తీసుకోవాలని అలాగే జిల్లా వెనుకబాటు పైన పాలకుల నిర్లక్ష్యం గూర్చి చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపుకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే జీవితం మొత్తం సర్వనాశనం

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణ పోలీస్ శాఖ వారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలురు)లో మాదక ద్రవ్యాల నియంత్రణ,వాటి వలన కలిగే దుష్పరిణామాలు గురించి శక్తి టీం ఇన్చార్జ్ ,ఏ.ఎస్.ఐ.ఆర్ సురేష్ కుమార్ నేతృత్వంలో బుధవారం పోలీస్ శాఖ, మరియు వారి బృందం విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ చాలా కీలకమని, తప్పు చేస్తే జీవితం మొత్తం సర్వనాశనం అవుతుందని,ఈ సమయంలో మీరు చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉండాలని, గంజాయి మొదలగు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించడం,వాటి వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు.సెల్ఫోన్లో అమ్మాయిలకు శక్తి యాప్ గురించి,ఎస్ ఓ.ఎస్ బటన్ గురించి వివరించారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఆయుధముగా ఉపయోగపడుతుందని తెలియ జేశారు 1930, 1098,112 తదితర టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు సెల్ఫోన్లో ఫోటో మార్ఫింగ్, మహిళల భద్రతపై,సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు,ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నతమైన శిఖరాల అధిరోహించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెచ్చుకునే విధంగా మెలగాలని సమాజానికి ఉపయోగపడే విధంగా తయారవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ వెలమల అప్పారావు, వెంకటరమణ విజయరాజ్, మాణిక్యరాజ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలునాటిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గాదెలవలస గ్రామంలో బుధవారంనాడు కొత్తగా ప్రారంభించిన బాలికలవసతి గృహం ఆవరణలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మొక్కలనునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, పచ్చదనాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థలలోను, ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో, మైదానములలో, రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటడంలో అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈఈకార్యక్రమంలోసర్వ శిక్ష అభియాన్ ఏపీసి తేజేశ్వరరావు, ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, తహసిల్దార్ ప్రసన్నకుమార్, జిసిడిఓ భారతి, ఎంఈఓ సూరిదేముడు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మూడడ్ల శంకరరావు, సర్పంచ్ బి.తిరుపతిరావు, టీడీపీ నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాలనాయుడు, దామినేని భాను ప్రసాద్,బోగి శంకరరావు, బొన్నాడ సత్యనారాయణ, యాంద్రాపు ప్రసాదరావు, తిరుపతిరావు, రవీంద్ర, ధనంజయ, రామినాయుడు, బుడితి శ్రీనివాసరావు, గరికయ్య, కె.అరవింద్ కుమార్ రెడ్డి సింహాచలం, బూరాడ చిరంజీవి, మర్రాపు సత్యనారాయణ, తేలు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గిరిజన నాయకత్వంపై చిన్న చూపు విడనాడాలి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గంలో గిరిజన నాయకులు ప్రతినిధులు పై ప్రభుత్వాధికారులు చిన్నచూపు వీడాలని టిడిపి ఎస్టీ సెల్ అరకు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి బిడ్డిక తమ్మయ్య అన్నారు. బుధవారం కోటిపాం వద్ద రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై అధికారులు కేవలం గిరిజనులకు అవమానం కలిగిస్తూ గిరిజన వివిధ హోదాల్లో ఉన్న పేర్లను పెట్టకపోవడం చాలా బాధాకరమన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న శేఖర్ పాత్రుడు పేరును శిలాఫలకంపై రాయించారు కానీ ట్రైకర్ కార్పొరేషన్ డైరెక్టర్ పువ్వల లావణ్య పేరును రాయకపోవడం గిరిజనులకు చేసిన అవమానమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్లకు రాష్ట్రానికి చెందిన వారే కాబట్టి ఒకరు పేరు వేసి మరొకరు పేరు వేయకపోవడం గిరిజనులు పట్ల నిర్లక్ష్యమేనని అన్నారు. అధికారులు కు అందరినీ ఒకే విధంగా చూడాలి తప్ప ఇలా కొంతమందిని పేర్లు పెట్టి మరి కొంతమందిని అవమానించడం సరికాదని అన్నారు. ఈ నియోజకవర్గంలో గిరిజన నియోజవర్గం అయినప్పటికీ గిరిజనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న అధికారులు మాత్రం గిరిజన ప్రజాప్రతితులను గౌరవించకపోవడం చాలా బాధాకరమైన ఆయన అన్నారు.

శాశ్వత ఇంటి హక్కు పత్రాలు : డీపీఓ కొండలరావు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్ : రెవిన్యూ గ్రామ పరిధిలో గల ప్రతి ఇంటికి ప్రభుత్వము శాశ్వత ఇంటి హక్కు పత్రాలు పంపిణీతో పాటు, ఆయా ఇళ్లకు సంబంధించి హద్దులు, ఇంటి విస్తరణ, పొడవు, వెడల్పులు నిర్ణయించి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన స్వామిత్వ పై ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయి అవగాహన ఉండాలని డిపిఓ కొండలరావు అన్నారు. స్వామిత్వపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏడు మండలాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్వేలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిఏలకు అవగాహన కల్పించారు. బుధవారం ఎంపీడీవో జీ రమేష్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డిపిఓ కొండలరావు మాట్లాడుతూ మన్యం జిల్లాలో తొలి విడత కింద స్వామిత్వ పథకం కింద 250 రెవెన్యూ గ్రామాలను ప్రభుత్వం గుర్తించిందని ,అందుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జిపిఎస్ మ్యాప్ అనుగుణంగా గ్రామస్థాయిలో గల ఇళ్ల యొక్క స్థితిగతులు, వాటి యొక్క విస్తీర్ణ హద్దులు ,శాశ్వత పత్రాలు తదితర వాటిపై సర్వే చేపట్టాలన్నారు. ఈ విధానం మూలంగా ఆ ఇంటి యజమానికి పూర్తి హక్కు శాశ్వత పత్రాలు ప్రభుత్వమే జారీ చేస్తుందని వివ రించారు. పూర్వీకుల నుంచి అన్నదమ్ములకు వచ్చిన ఇంటి ఆస్తి కూడా గ్రామ తీర్మానంతో శాశ్వత పత్రాలు జారీ చేస్తారని వివరించారు. జిపిఎస్ మ్యాప్ లో ప్రభుత్వం జారీ చేసిన విధంగా గ్రామ స్థాయిలో సర్వే పూర్తి జరిగే అందుకు అనుగుణంగా గ్రామ రెవిన్యూ లో గల గృహ నిర్మాణాలు ఖాళీ స్థలాలు ప్రభుత్వ భవనాలు కాలువలు రోడ్లు ప్రతి ఒక్క విషయం కూడా పూర్తిస్థాయిలో సర్వే చేయాల్సి ఉంటుందని వివరించారు ఇందులో అన్ని శాఖల అధికారులు సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. అవగాహన సదస్సుకు డిఎల్పిఓ తో పాటు ఏడు మండలాల సిబ్బంది హాజరయ్యారు.

అధ్వాన స్థితిలో శాఖా గ్రంథాలయం

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణంలో ఉన్నటువంటి శాఖా గ్రంథాలయ పరిసర ప్రాంతాలు రోజురోజుకు దుర్గంధ భరితంగా తయారయ్యి పాఠకులకు నరకాన్ని చూపిస్తున్నారు. బుధవారం శాఖా గ్రంథాలయం చుట్టూ నీళ్ల ట్యాంక్ వాటర్ ను విడిచిపెట్టి బురద మయంగా తయారు చేశారు.దీనికి తోడు గ్రంథాలయ చుట్టూ చెత్త తో కూడిన బళ్ళు, మలమూత్ర విసర్జనలు అత్యంత దారుణంగా ఆ ప్రాంతమంతా తయారయ్యింది. పట్టించుకోవలసిన నగర పంచాయతీ అధికారులు చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు దీనితో పాఠకులు గ్రంథాలయానికి చేరుకోవాలంటే నరకయాతన పడుతున్నారు ఎన్నోసార్లు అధికారుల ముందు మొరపెట్టుకున్న అర్జీలు పెట్టుకున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో కథనాలు వచ్చిన పట్టించుకునే పాపానికి పోలేదు తాజాగా నగర పంచాయతీ ఏఈ దేవి ప్రసాద్ కు గ్రంథాలయ అధికారి గణేష్ బాబు కౌన్సిలర్ కాంతారావు సమస్యని వివరించారు ఏఈ స్పందిస్తూ గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం కోసం పనులు ప్రారంభిస్తామని పరిసరాలు తప్పనిసరిగా బాగు చేసే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు సంచాలకులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో రీసర్వే ప్రక్రియను సర్వేశాఖ అదనపు సంచాలకులు ఆర్. గోవిందరావు తనిఖీచేశారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి ప్రక్రియపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పలు లే అవుట్లను పరిశీలించిన పరిస్థితులకు అనుగుణంగా అర్హులకు వాటిని మంజూరు చేయుటకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసన్న కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఉమా మహేశ్వరరావు, సర్పంచ్ సన్యాసినాయుడు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

52 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - జి.మాడుగుల : జి.మాడుగుల మండలం సోలాభం పంచాయతీ తాసేరుబయలులో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గెమ్మెలి పిహెచ్సి డాక్టర్ బాబ్జి ఆధ్వర్యంలో తాసేరుబయలు గ్రామంలో సిబ్బందితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 52 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పిలు హనుమకుమారి, భాగ్యదీపిక, ఎంపిహెచ్ ఏ నాగమణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, పిసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



విశాలాంధ్ర - జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం బిజెపి నాయకులు,కూటమి ఆధ్వర్యంలో పాడేరు మార్కెట్ యార్డ్ చైర్మన్. మచ్చల మంగతల్లి. (బీజేపీ)ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం పాడేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మచ్చల మంగ తల్లి ని గూడెం కొత్త వీధి. బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి దుస్సాలువ తో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమ నికి పాడేరు టిడిపి ఇన్చార్జి. గిడ్డి ఈశ్వరి. జనసేన పార్టీ. ఇన్చార్జ్. వంపురి గంగులయ్య. గూడెం కొత్త వీధి. (బిజెపి) ఎంపీటీసీ.. అల్లూరి జిల్లా ఉపాధ్యక్షురాలు. రీమల రాజేశ్వరి. మండల ప్రెసిడెంట్. కాకురు శేఖర్. జిల్లా నాయకులు. ఏం రామ్ కిరణ్ కుమార్. రీమల పాల్. అల్లూరి జిల్లా ఐటీ కన్వీనర్. పంద ఈశ్వరరావు . మండల ప్రధాన కార్యదర్శి. చల్లంగి అత్యుత్. పాల్గొనడం జరిగింది.

ఆగస్టు 9న ఉత్సవంలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర - సీతంపేట : ఆగస్టు 9వ తేదీన నిర్వహించబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఒక ఉత్సవంలా నిర్వహిస్తామని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రతిబింబించేలా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల కోసం రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఉత్సవంలో ఐటీడీఏకు సంబంధించి వివిధ అభివృద్ధి పథకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా గిరిజన కళలు ప్రతిబింబించాలని అన్నారు. గిరిజనుల్లో అన్ని జాతులకు సంబంధించిన నృత్యాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. శోభాయాత్రలో అధికారులు, గిరిజన నాయకులు సమన్వయంతో కొనసాగాలని సూచించారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. ఈ ఉత్సవంలో అన్ని మండలాల నుంచి ప్రజల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలన్నారు. గిరిజన సంస్కృతి ప్రతిబింబించాలని సూచించారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు తాగునీరు భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గం ఇన్చార్జ్ పడాల. భూదేవి, పాలకొండ డిఎస్పి రాంబాబు, ఏపీవో జి. చిన్నబాబు, ఏవో సునీల్, డీడీ అన్నదొర, ఈఈ కుమార్, పీహెచ్ వో గణేష్,ఎస్ఐ అమ్మానరావు,ఇతర అధికారులు, గిరిజన సంఘాల నాయకులు బిడ్డిక. తేజేశ్వరావు, బిడ్డిక. శ్రీను, గిరిజన ఉద్యోగ సంఘాల నాయుకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు 12,944 టన్నులు యూరియా సరఫరా

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాకు 12,944 టన్నులు యూరియా ఇప్పటి వరకు సరఫరా అయిందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 11,327 టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా, ఇప్పటి వరకు 12,944 టన్నులు జిల్లాకు సరఫరా అయ్యాయని ఆయన చెప్పారు. జిల్లాలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం అనవసరపు ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఎరువుల పంపిణీ పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నామని, పలు మండలాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల లభ్యత, పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఖరీఫ్-24 సీజన్లో ఇదే సమయంలో 9,465 టన్నుల యూరియాను వినియోగించారని, జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ 25 సీజన్లో ఇప్పటి వరకు 9,957 టన్నుల యూరియా వినియోగించగా, మిగిలినది ఆర్ ఎస్. కెలు, సొసైటీలలో అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. 600 టన్నుల ఆర్ సి ఎఫ్ కంపెనీ యూరియా కూడా జిల్లాకు చేరాయని ఆయన తెలిపారు. ఈ నెల 31న క్రిస్కో కంపెనీకి చెందిన 500 టన్నుల యూరియా రానుందని, పంటల సాగు నమోదైన మండలాలకు ప్రాధాన్యతా క్రమంలో యూరియాను కేటాయిస్తున్నామనీ చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద 625 టన్నులు ., సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద 1440 టన్నులు యూరియా, మార్క్‌ఫెడ్ వద్ద 120 టన్నుల బఫర్ యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రైతులకు రానున్న ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో కూడా జిల్లా అవసరాలకు సరిపడా యూరియా రానున్నదని, ముందస్తుగా ఎక్కువ బస్తాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.యూరియా అవసరమగు రైతులు సొంతంగా విక్రయ కేంద్రాన్ని సందర్శించి, వారి బయోమెట్రిక్ ఆధార్ వివరాలు ఇ - పాస్ లో ఆన్ లైన్ విధానంలో నమోదు చేసి ఎరువుల కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.డీఏపీ, పొటాష్, సూపర్ పాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 245 రైతు సేవ కేంద్రాల ద్వారా 7,235 టన్నులు, 22 సొసైటీల ద్వారా 1,369 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు.యూరియా వినియోగాన్ని తగ్గించటానికి ఇటీవల అనేక ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్రవ రూప ఎరువులైన, నానో యూరియా, డిఏపీ ఎరువులను రైతు సేవ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులకు సంబంధించి ఏదైనా సూచనలు, మార్గదర్శకాలు, సమాచారం అవసరమైతే జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు (7989434766) కాల్ చేయవచ్చని తెలిపారు.

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర - బలిజిపేట : విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది నిధులు విడుదల చేస్తున్నదని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు బలిజిపేటలో రూ.కోటి ఎనిమిది లక్షలతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన టైపు- 4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఆయన బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందే తప్ప అభివృద్ధి చేసేందుకు బాటలు వేయాలేదన్నారు. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఇక్కడి వసతి గృహంలో విద్యను అభ్యసించేందుకుదీన్ని ప్రారంభించామని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ పిల్లలను ఈ వసతి గృహంలో చేర్పించేటట్టు చేసి ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యారంగాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి విద్యలో మన రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఆయన ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడి వసతి గృహం చుట్టూ సిబ్బంది పెంపకం చేస్తున్న వివిధ రకాల మొక్కలను, పరిసరాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా బలిజిపేట ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్ టి ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, స్కూల్ సిబ్బంది, సర్వ శిక్ష అభియాన్ అధికారి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటిపాంలో తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర - కొమరాడ : కోటిపాం గుమడ గ్రామాల్లో తొలి అడుగు కార్యక్రమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం కోటిపాం పంచాయతీ కోటిపాం గ్రామం కోటిపాం కాలనీలో గుమడ పంచాయతీలో సీతబంపురం గ్రామాల్లో ప్రభుత్వ విప్ కురుపం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికే ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకి అండదండగా ఉందని రాష్ట్రం గత ఐదు వైసీపీ పాలనలో రావణ రాష్ట్రంలో ఉండేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కే పవన్ కళ్యాణ్ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏడాది పాలన లో ఆంధ్ర రాష్ట్రం పరుగులెడుతుందని రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్‌లో ఉన్న పథకాలన్నీ అమలు చేస్తామని ఆమె ప్రజలకు వివరించారు తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు జనసేన పార్టీ మండల కన్వీనర్ శ్రీకర్ బిజెపి మండల కన్వీనర్ ద్వారపురెడ్డి సురేష్ గొట్టాపుతిన్నాథ ఏఎంసీ డైరెక్టర్ నీర శ్రీనివాసరావు వి.శరత్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలకు ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర - గంగవరం : గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో బిఈడి అసిస్టెంట్గా పనిచేస్తూ 40 సంవత్సరాల గిరిజన సంక్షేమ విద్యాశాఖలో ఉపాధ్యాయురాలిగా ఉత్తమబిసేవలందించి పదవి విరమణ చేయనున్న జి. రాధా కుమారి సన్మాన కార్యక్రమం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రోలుపల్లి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, మండల విద్యాశాఖ అధికారి టి. మల్లేశ్వరరావు, విశ్రాంత ఐటిడిఏ ఏవో పేరునాయుడు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి రుక్మండాయ్య ప్రసంగిస్తూ గిరిజన విద్యాభివృద్ధికి 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రాధా కుమారి సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఆయన కొనియాడారు. గిరిజన విద్యా సేవకు అంకితమైన రాధాకుమారి సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత పరిపాలనాధికారి పేరు నాయుడు మాట్లాడుతూ 1985 నుండి

రాధాకుమారి ఏజెన్సీ పాఠశాలలో విద్యాభివృద్ధికి సేవలం దించారన్నారు. విశ్రాంత గిరిజన సంక్షేమ అధికారులు ప్రసాద్ , ప్రసాద్ బాబు, ఆకులు వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయుల్లో రాధాకుమారి ఒకరని ఆమె అందించిన సేవలు అభినంద నీయం అన్నారు. మండల విద్యాశాఖ అధికారి టి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మార్గదర్శకులని ఆ ఉపాధ్యాయ వృత్తిలో ఎందన్నో తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు రాధా కుమారి 40 సంవత్సరాల సేవలందించడం ఎంతో అభినంద`నీయం అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే . కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా రాదా కుమారీ ఎన్నో ఉత్తమ సేవలు అందించారని పదో న్నతులను సైతం వదులుకొని పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయడం ఎంతో ఆనందదాయకుని అభినందనీయమని పేర్కొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు, రచయితలు యస్ యమ్ . పట్నాయక్, ఇమ్మానియేల్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి వి ఎస్ రామారావు, బి నాగేశ్వరరావు, యమ్ శ్రీరాములు , పీఎస్ కుమార్ తదితరులు వారి ప్రసంగాల్లో రాధాకుమారి అందించిన సేవలను అభినందించారు. రాధా కుమారి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, బంధువులు, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల తరపున ఘనంగా సన్మానించారు. ఆమెతో పాటు పనిచేసిన ఉపాధ్యాయులు సహోపాధ్యాయులు ఏజెన్సీ నుండి భారీగా తరలివచ్చారు. వ్యాఖ్యాతగా సీనియర్ ఉపాధ్యాయుని ఉమాదేవి వ్యవహరించారు. పాఠశాల డిప్యూటీ వార్డెన్ మడకం లావణ్య, ఉపాధ్యాయులు లక్ష్మి, భవాని, లలిత, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రాంబాబు అడ్డతీగల, గంగవరం మండల యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు పి రాంబాబు, సిహెచ్ రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఏమైనా ఉన్నా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం

జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనీ. అవసరాన్ని బట్టి సమస్యలుంటే ప్రభుత్వందృష్టికి తీసుకెళ్తామని!జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల రాణి, పేర్కొన్నారు. బుధవారం వడ్డిగూడెం సచివాలయం, వరరామచంద్రాపురం,జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సచివాలయం, రాజుపేట సచివాలయంలో విస్తృతంగా పర్యటన చేశారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ లో సిబ్బంది కొరత ఏమైనా ఉందాని అడిగారు.అవసర మైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మిడ్డే మీల్స్ ఏలా ఉంది సక్రమంగా ఉన్నాయా! లేదాని తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి వేదిక సచివాలయమని ఎట్టిపరిస్థితుల్లో సమయపాలనపాటించాలని సూచించారు. సచివాలయం సిబ్బంది నియమనిబంధనలు పాటించాలని, సమయానికివిధుల్లో ఉండాలని

ఏమైనా తేడా వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని సూచించారు. జూనియర్ కళాశాల పనితీరు కళాశాల వాతావరణం స్టూడెంట్స్ ,లెక్చరర్ల మధ్య కమ్యూనికేషన్స్, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి ఫలితాలు రావాలని సూచించారు.విద్యతోనే అన్నీ సాధ్యమని వరరామచంద్రాపురం కళాశాలకు మంచి పేరుతో పాటు మంచి రిజల్ట్ రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాగుల అంజనరావు, శేషవేణుబాబు సాయిరాం పవన్ కళ్యాణ్ వంశి రేవంత్ సాయిరాం పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి ఘన సన్మానం

విశాలాంధ్ర - జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ కేంద్రంలో సచివాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సచివాలయం ఉద్యోగులకు సంకాడ పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఉలం ఈశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ జ్యోతిరాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న డిజిటల్ అసిస్టెంట్ జి రమేష్, వెల్ఫర్ అసిస్టెంట్ ఝాన్సీ రాణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణ, సర్వేర్అసిస్టెంట్ ఎలియా, వీఆర్వో కె తరుణ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని, వెటర్నరీ అసిస్టెంట్ చైతన్య కృష్ణ, మహిళా పోలీస్ దేశగిరి

భాగ్యశ్రీ, ఏఎన్ఎం మాధురి, యొక్క సేవలను కొనియాడారు. పంచాయతీ అభివృద్ధికి, అలాగే సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు చేరటానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జనసేన పంచాయతీ అధ్యక్షులు ఉలం ఈశ్వరరావు మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు బదిలీపై వెళ్ళటం బాధాకరమైన ఉద్యోగ వృత్తిరీత్యా తప్పదు, వారు ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలకు మంచి సర్వీస్ అందించి భవిష్యత్తులో వృత్తిరీత్యా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సెక్రెటరీ జ్యోతిరాణి, దేశగిరి గోవిందరావు, లోతదేముడు, ఉలం ఈశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులకు మెమొంటోలు బహుకరిస్తూ దుస్సాలువతో సన్మానించారు. సెక్రెటరీ జ్యోతి రాణి, మామిడి నాగేంద్ర, దంబూరి చిట్టిబాబు, కూటమి, వైసిపి పలువురు వక్తలు సచివాలయం ఉద్యోగుల సేవలను కొనియాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు ప్రసంగించిన వక్తలు భావోద్వేగానికి గురి అయ్యారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జ్యోతి రాణి, ఎం లక్ష్మణరావు, ఉలం బాబురావు, సద్ద బుజ్జి పడాల్, మామిడి చంటిబాబు, సంజీవి రావు, పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పార్వతీపురం : పట్టణ మూడో వార్డు వివేకానంద కాలనీలో బుధవారం పట్టణ అధ్యక్షుడు గుండ్రెడ్డి రవికుమార్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయచంద్ర పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు వార్డ్ ప్రజలు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్ర మౌళి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ప్రధాన రహదారి తో పాటు వెంకటరాయుడు కోనేరు గట్టు తదితర ప్రాంతాల్లో వాహనాలు తనిఖీలను నిర్వహించారు ప్రధానంగా ద్విచక్ర వాహనాలపై వెళుతున్నటువంటి వారిని తనిఖీలు చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ త్రిబుల్ రైడ్ డ్రైవింగ్ చేస్తే కట్టిన చర్యలు తప్పవని సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈవ్ టీజింగ్కు పాల్పడితే కటకటాలు పాలవుతారని హెచ్చరించారు.ఆయనతోపాటు ఎస్ఐ ప్రయోగమూర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జీకే విధి : ఏడాది కాలం పాలన పూర్తి అయినా సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు పిలుపు మేరకు 16.పంచాయతీల గ్రామకమిటీ అధ్యక్షులకు, క్లస్టర్ చార్జీలు, బూత్ యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, కన్వీనర్లు, కోకన్వీనర్లు మండల కమిటీలు నాయకులు కార్యకర్తలు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అతి త్వరలో ఇంటింటికివెళ్లి ఆన్లైన్ సర్వే చేసి విజయవంతం చేయాలనీ జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు గ్రామకమిటి లకు ఆయన కోరారు. జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పాడేరు నియోజక వర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మన టిడిపి నాయకులు కలసి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్న కేంటిన్లు, ఫ్రీ గ్యాస్, ప్రతి పేదవారికి ఇల్లు,కొత్త రేషన్ కార్డులు, త్రాగునిటీ, సాగునిటీ, రోడ్లు మరమ్మత్తులు వంటి ప్రభుత్వం అమలు పరచినవంటి పథకలు ప్రజలకు చేరావేస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్న పథకలు బాగున్నాయా బాగు లేదా?అలాగే గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎలా ఉండేది అన్న కోణం లో ప్రజల దృష్టి కి తీసుకో వెళ్తూ ప్రజలకు వివరిస్తూ సూపరిపాలన జై ప్రదంచేసి కూటమి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థ లు వంచాయితీ ఎన్నికలకు దృష్టి లో పెట్టుకొని పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచిస్తూ ఆయన విజ్ఞప్తి చేశారు.

డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ పరిశీలించిన పీఓ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాచిపెంట మండలం కొత్తవలసలో డ్రోన్ ద్వారా చేపట్టిన యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని పీఓ బుధవారం పరిశీలించారు. ఈనందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తితో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టను గిరిజన ప్రాంతమంతా విస్తరించాలని అన్నారు. తదుపరి సాలూరు మండలం పోతన్నవలసలోని వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మలేరియా నివారణ స్ప్రే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తోనాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులకు వలు సూచనలు జారీచేశారు. ఈ పర్యటనలో డీఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సంధ్యారాణి రాక

విశాలాంధ్ర - మక్కువ : మండలంలోని డీ సిర్లం, గ్రామానికి, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, పాల్గొంటు న్నారు, కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన. ఇంటింటికి తెలుగుదేశం సుపరి పాలనలో తొలి అడుగు 4.1 కార్యక్రమంలో పాల్గొంటారని, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గుళ్ళ వేణుగోపాల్ నాయుడు, తెలిపారు కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని అన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ

విశాలాంధ్ర - పాచిపెంట : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు కావలసిన ఎరువులతో పాటు సబ్సిడీపై యాంత్రిక పరికరాలను కూడా అందించడం జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు మండలంలో గల కొత్తవలస రైతు భరోసా కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రైతులు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ రైతు సంక్షేమమే కోరుతూ రైతన్నలకు రైతులపై అనేక పరికరాలను అందించడంలో ముందంజలో ఉన్నారని ఎఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ పాల్గొన్నారు. అదేవిధంగా సాలూరు వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యవతి మాట్లాడుతూ రైతు రైతుబంధు చంద్రబాబు నాయుడు అని రైతులకు , వారి అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి రైతుల అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. అదేవిధంగా రసాయన ఎరువులకు స్వస్తి పలికి ప్రకృతి సేద్య పంటలను రైతులు వినియోగించి భూసారం పెంచే విధంగా రైతుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి తిరుపతిరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాము దేశం పార్టీఉపాధ్యక్షులు కొత్తల పోల్నాయుడు యువత అధ్యక్షుడు సిహెచ్ కనక బాబు ,ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు పాచిపెంట ఎంపీటీసీ ఉమా మహేశ్వరరావు, మోసూరు పిఎసిఎస్ అధ్యక్షులు వి సింహాచలం మాదిరెడ్డి మజ్జా రావు రైతులు పాల్గొన్నారు.

రైతులు బ్యాంకుల వద్ద ఎన్ పిసిఐ చేయించుకోవాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : అన్నదాత సుఖీభవ పథకం పొందుటకు రైతులు బ్యాంకుల వద్ద ఎన్ పిసిఐ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో దాదాపు 14 వందల మంది రైతుల ఎన్ పిసిఐ వివరాలు పెండింగులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు సంబంధిత బ్యాంక్ వద్దకు వెళ్లి ఎన్ పిసిఐ చేయించుకోవాలని అన్నారు. ఎన్ పిసిఐ పెండింగ్ ఉన్న రైతుల వివరాలు గ్రామ రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామవ్యవసాయ సహాయకులు రైతులకు తెలియజేస్తారని జిల్లా కలెక్టర్ చెప్పారు. రైతులు ఎన్ పిసిఐ కు బ్యాంక్ వద్దకు వచ్చినప్పుడు బ్యాంక్ అధికారులు సహకరించి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జీడి ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలించిన కలెక్టర్: పార్వతీపురంలో గల జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ప్రాసెసింగ్ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రాసెసింగ్ ను మంచి నాణ్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నాణ్యత ప్రమాణాలు చక్కగా ఉండటం వలన మార్కెట్లో ఒక బ్రాండ్ క్రియేట్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా మార్కెటింగ్ కు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయని చెప్పారు. జీడి పరిశ్రమకు జిల్లా అనువుగా ఉంటుందని, జిల్లాలో పెద్ద ఎత్తున జీడి ఉత్పాదకత ఉండటం, ఇందుకు సహకరిస్తుందని ఆయన చెప్పారు. సిబ్బంది ఎప్పటికప్పుడు మంచి నైపుణ్యాభివృద్ధిని సాధిస్తూ మార్కెట్కు ధీటుగా ప్రాసెసింగ్ చేస్తూ ఒక ఆకర్షణగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - సాలూరు : విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తోణాం బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.రామారావు,వార్డెన్ మువ్వల లచ్చయ్యలకు ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాత్సవ సూచించారు. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కొర్రా సునీల్ ఇటీవల పాము కాటుకు గురయ్యాడు.ఈ విషయం పై ఆరా తీయడంతో పాటు పాఠశాలను పరిశీలించడానికి పిఓ శ్రీవాస్తవ బుధవారం తోణాం ఆశ్రమ పాఠశాలకు విచ్చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో అనారోగ్యం తో బాధపడుతున్న విద్యార్థులను పరిశీలించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతి చదువుతున్న కూనేటి ఆనంద్ మలేరియా తో బాధపడుతూ పాఠశాలలో సిక్ రూం లో ఉండటాన్ని గమనించిన పిఓ వెంటనే చికిత్సను అందించాలని సూచించారు. కొర్రా సునీల్ పాముకాటుకు ఎలా గురయ్యాడని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో నీటి సౌకర్యం లేనందను స్నానం నిమిత్తం సమీపంలో ఉన్న వాగు వద్దకు వెళ్ళగా పాము కాటుకు గురయ్యాడని హెచ్ఎం బదులిచ్చారు. సునీల్‌కి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆహారం తయారుచేయడానికి కావలసిన నీటిని గ్రామంలో వేరొకరు ఇస్తున్నారని తెలిపారు.ఈ విషయం పై ఐటిడిఏ డిఈఈ సంతోష్ తో మాట్లాడారు.నీటిని అందించాలంటే ఏమి చేయగలవో తెలియజేయాలని సూచించారు.నీటి కొరతను అరికట్టే శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో ఉన్న తుప్ప,డొంకలను తొలగించాలన్నారు.సమయానికి ఫాగింగ్ చేయాలన్నారు.ఆరోగ్యం పట్ల అలసత్వం వహించవద్దన్నారు.వానా కాలం లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పొలాల్లో డ్రోన్ ద్వారా చీరపీడల నివారణ : ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర - పాచిపెంట : మండలంలో కోటికి పెంట పంచాయితీ కొత్తవలస గ్రామం సమీపం లో గల చిన్న చెరువు పై దోమలపై దండయాత్ర డ్రోన్ ద్వారా పిచికారి దృశ్యాన్ని మరియు పత్తి పంట పొలాల్లో డ్రోన్ ద్వారా చీరపీడల నివారించ దానికి పురుగుల మందును పిచికారి చేస్తున్న దృశ్యాన్ని ఐటిడిఎ పిఓ ఆశుతోష్ శ్రీవత్సవ బుధవారం పరిశీలించారు. ఈ డ్రోను మండలంలో బంగారమ్మ రైతుల మిత్ర బృందానికి 80 శాతం సబ్సిడీతో డ్రోన్ మంజూరు చేశారు. ఈ డ్రోన్ ద్వారా గ్రామాల్లో ఉన్న మరుగునీటి చెరువులలో దోమల నివారించేందుకై డ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా మరుగు నటి చెరువులలో డ్రోన్ సహాయంతో దామలను నివారించవచ్చునని తెలిపారు. మందును డ్రోను ద్వారా ఎంత మేర పిచికారి చేయవచ్చునని విషయాన్ని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కరరావు గొప్ప జిల్లా వైద్యాధికారి పద్మావతి, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి శివకుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యవతి వ్యవసాయ అధికారి తిరుపతిరావు, ఏఎంసీ చైర్మన్ ముఖి, మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్, ప్రధాన కార్యదర్శి, మతల బలరాం ఉపాధ్యక్షులు కే.పోల్‌నాయుడు యువత అధ్యక్షుడు చల్ల కనక బాబు ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగరావు, పాచిపెంట ఎంపిటిసి, ఉమా పిఎసిఎస్ అధ్యక్షులు పి సింహాచలం మజ్జ రావు, రైతులు పాల్గొన్నారు.

డిఇఐసి వైద్యులు, సిబ్బందితో సమీక్ష

విశాలాంధ్ర - బెలగాం : బాలలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలు అందించడమే ధ్యేయంగా జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం (డిఇఐసి) వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. జిల్లా కేంద్రంలో ఉన్న డిఇఐసిను బుధవారం ఆయన సందర్శించి వైద్య బృందంతో సమీక్ష జరిపారు. క్షేత్ర స్థాయిలో, ఆసుపత్రుల్లో గుర్తించిన పుట్టుక, ఎదుగదల లోపాలు, వ్యాధులు (4డి)తో ఉన్న బాలల వివరాలు వీరిలో శస్త్ర చికిత్స, థెరపీలతో లోపాలు సవరించబడిన మరియు ఆరోగ్యం మెరుగు పడ్డ పిల్లల వివరాలను అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. కేంద్రంలో వైద్య పరికరాలు, ఉపకరణాల పని తీరుపై తెలుసుకున్నారు. ముఖ్యంగా వంకర పాదాలు, గ్రహణం మొర్రి పుట్టుక లోపాలతో గుర్తించిన పిల్లలకు శస్త్ర చికిత్స ద్వారా లోపాలు సవరించడం జరిగిందన్నారు. డాక్టర్ జగన్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న స్కూల్, అంగన్వాడీ స్క్రీనింగ్ లను వైద్య సిబ్బంది పారదర్శకంగా చేపట్టి పుట్టుక, ఎదుగుదల లోపాలు, వ్యాధులు ను(4డిఎస్) సత్వరమే గుర్తించి డిఇఐసి కేంద్రానికి చేర్చాలని, అందుకు ఆరోగ్యశాఖ ద్వారా ఉచితంగా ఏర్పాటు చేసిన ఆర్.బి.ఎస్.కె వాహనాన్ని సద్వినియోగం చేయాలన్నారు. తద్వారా బాలలకు ఆరోగ్యకరమైన, జీవన ప్రమాణాలు మెరుగుపడే భవిష్యత్ అందజేయవచ్చున్నారు. ఈ సమీక్షలో పిల్లల వైద్య నిపుణులు డా. ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు డా.సౌజన్య, ఇఐ స్రవంతి, ఫిజియోథెరపిస్ట్ ఎద్దు లక్ష్మీనారాయణ, సైకాలజిస్ట్ ఉదయ్ కుమార్, అంజమ్మ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేవాళ్లులో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - కొయ్యూరు : కొయ్యూరు మండల పరిధిలోని రేవాళ్ల గ్రామంలో మువ్వ చిన్న బాపి రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఇటీవల ఈ ప్రాంతంలో జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, కీళ్ల నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు ఎక్కువవవు తుండటంతో, గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారి హేమంత్ కుమార్ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఆయనతో పాటు నర్సులు, టెక్నీషియన్‌లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు విస్తృతంగా సేవలు అందించారు. రక్త నమూనాలు, జ్వరం, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులపై పరీక్షలు నిర్వహించగా, సుమారు 320 మంది గ్రామస్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు, ఇంజెక్షన్లు, ఆరోగ్య సలహాలు శిబిరంలోనే ఉచితంగా అందించారు. గ్రామ సర్పంచ్ జనమూరి వెంకటలక్ష్మి మాట్లాడుతూ "ఇది మా గ్రామానికి ఎంతో అవసరమైన శిబిరం. మువ్వ చిన్న బాపి రెడ్డి ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఎంతో సహాయం చేశారు." అని ప్రశంసించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై ట్రస్ట్ సేవలను అభినందించారు. లబ్ధిదారురాలు మాట్లాడుతూమాకు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే వైద్యం లభించటం చాలా సంతోషకరం. మంచి మందులు, వరీక్షలు చేశారన్నారు. శిబిరానికి సహకరించినవారు రాజేంద్రపాలెం వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు,మువ్వ చిన్న బాపి రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు,గ్రామ వాలంటీర్లుపాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

గిరిజన గ్రామాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర - మక్కువ : మక్కువ మండలంలోని ఆరు గిరిజన గ్రామాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రగ్గులను పంపించారు. బుధవారం 6 గిరిజన గ్రామాలలో రగ్గులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని బాగుజోలలో 24 కుటుంబాలు, చిలక మెండంగి లో 48 కుటుంబాలు, బెండమెడంగిలో ఐదు కుటుంబాలు, తాడిపుట్టిలో 10 కుటుంబాలు, దోయ్ వర లో ఐదు కుటుంబాలు, సిరివరలో 130 కుటుంబాలు వెరసి 222 కుటుంబాలకు, కుటుంబానికి మూడు రగ్గులు చొప్పున పంపిణీ జరిగింది. రగ్గులు పంపిణీ పట్ల గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ మరియు రానున్న శీతాకాలం సీజన్ లో రగ్గులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తుపెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో రగ్గులు పంపించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.